# ఇరువాలు

తెలంగాణ సాహిత్య వ్యాసాలు

డా॥ కాసుల లింగారెడ్డి



కందెన
ప్రచురణలు

# ఇరువాలు

(తెలంగాణ సాహిత్య వ్యాసాలు)

మొదటి ముద్రణ : 2012

ప్రతులు : 1000

ప్రచురణ : కందెన ప్రచురణలు

......

ప్రతులకు :

**డా॥ కాసుల లింగారెడ్డి**

యం.బి.బి.యస్.,డి.సి హెచ్.(ఉస్మా)

అపర్ణ పిల్లల వైద్యశాల, జనగామ

సెల్ : 9948900691

Email: kasulakavi@gmail.com

*నవోదయ, సహచర, దిశ పుస్తక కేంద్రాలలో*

ముఖచిత్రం :

**అన్నవరం శ్రీనివాస్**

లే-ఔట్ & కవర్ డిజైన్, ముద్రణ :

**అంకుష్ ప్రింటర్స్ & డిజైనర్స్**

నల్లకుంట, హైదరాబాద్ - 500 044.

ఫోన్ : 040-27663211, 9912929078

e-mail : ankush.pd@gmail.com

వెల : **70/-**

# విషయ సూచిక


| | | |
|---|---|---|
| k | తెలంగాణ నాగేటి చాళ్లల్లో – **వరవరరావు** | **7** |
| k | కొంత ఇష్టం, కొంత అనిష్టం – **కాసుల ప్రతాపరెడ్డి** | **13** |
| k | ఇంట్రో – **కాసుల లింగారెడ్డి** | **19** |
| 1. | కవిత్వానికి దండం పెడతా | **23** |
| 2. | ఆధునిక వచన కవిత్వంలో వస్తు, శిల్పాలు | **29** |
| 3. | మనమేం తక్కువ కాదు | **39** |
| 4. | ఒక విద్రోహ దినం | **43** |
| 5. | తెలంగాణ పల్లెల్లో కవిత్వపు ఊట 'గుక్క' | **50** |
| 6. | ధర్మాగ్రహ ప్రకటన | **54** |
| 7. | పోరాటాల 'మునుం' బట్టిన తెలంగాణ | **58** |
| 8. | ఆ ఉదయం ఎప్పటికైనా వస్తుంది | **70** |
| 9. | ఒక కాలం కన్న కవి | **75** |
| 10. | తెలంగాణ చరిత్రాకాశం మీద తొలిగిన కుట్రల కృత్రిమ మేఘం | **82** |
| 11. | ఒక ఉద్విగ్న మానస సంభాషణ | **90** |
| 12. | ప్రజలే చరిత్రనిర్మాతలు | **95** |
| 13. | హా! సహీ, యే పొట్టా పాగల్ హో గయా | **101** |
| 14. | ఇవి కథలు కావు యదార్థ, జీవిత వ్యథార్థదృశ్యాలు | **107** |
| 15. | తెగిన ఉయ్యాలలో పగిలిన స్వాప్నికుని కేరింతలు | **113** |
| 16. | విముక్తి దారులు వెతుకుతున్న 'జులూస్' | **122** |
| 17. | ప్రపంచీకరణ x స్థానికీకరణ– సాహిత్య ఉద్యమాలు | **136** |

# ఇంట్రో

ఇతర రచయితల అంతరంగాల్ని ఇదిగా నేనెప్పుడూ చదవలేదు. నా inner voice ని నేనెప్పుడూ తొక్కి పెట్టలేదు. జీవితంలో మొట్టమొదటిసారి ఒక విశాలమైన లైబ్రరీని చూసి, నాకు అనుభవంలేని జీవితాన్ని అక్కడి నవలల్లో చదువుతున్నప్పుడు నాకు ఆ కొత్తలోకం బాగా నచ్చేది. అట్లా సాహిత్యం పట్ల కలిగిన ప్రేమ సామాజిక అసమానతల పునాదిని పరిచయం చేసింది. చిన్నప్పటి నుంచి వ్యవసాయ పనుల్లో వింటున్న పాటల పరిచయం వల్ల లయాత్మక కవిత్వం నన్ను అమితంగా ఆకర్షించింది. అట్లా నాదే అయిన లోకాన్ని నేను సృష్టించుకున్న. స్నేహాలు, సినిమాలు, తిరుగుళ్ళు నా జీవితంలో చాలా తక్కువ. సాహిత్యాన్ని ఆలంబన చేసుకొని ఎదుగుతూ వచ్చాను. కవిత్వం లాంటదేదో రాయడం పదవతరగతి నుంచే ఆరంభమైంది. అది ఉస్మానియా మెడికల్ కాలేజీలో చేరేనాటికి ఒక స్పష్టతని సంతరించుకున్నది. కవిత్వం జీవితంలో విడదీయరాని భాగమైంది. కాని, వైద్య విద్యార్థులకు ఇట్లాంటి వ్యాపకాలకు సమయం దొరకదు. అనాటమీ చదవాలా, అనాటమీలో ఫెయిలైన కేశవరెడ్డి అంతరంగం(సిటీ బ్యూటిఫుల్) చదవాలా అన్న మీమాంస వెంటాడేది. దేహ అవయవాల పనివిధానం (ఫిజియాలజీ) చదవాలా, సామాజిక రాజకీయార్థిక పునాదులు చదవాలా అన్న సందిగ్ధం వెంటాడేది. మెదడు పొరలకంటిన 'రక్తాశ్రువులు', కోట్నీస్ అమర్ కహానీ నన్ను ఏదో ఒక దానికి పరిమితం కానివ్వలేదు. రాయాలనెప్పుడూ నేను కవిత్వం రాయలేదు. నా ఉద్వేగాల్ని, దుఃఖాల్ని, ఒంటరితనాన్ని ప్రకటించడానికి కవిత్వం రాశాను. అసమ సమాజంలోని దుర్మార్గాన్ని, అహేతుకతను సహించలేనప్పుడు రాశాను. దాదాపు రెండేండ్లు ఒక్క కవిత కూడా రాయకుండా ఉన్న నేను మా బాపు చనిపోయినప్పుడు మళ్ళీ రాశాను. రెండేండ్ల నా కొడుకును కాన్వెంట్ చదువుల నిమిత్తం నాకు దూరంగా హైదరాబాద్‌లో ఉంచాల్సివచ్చినప్పుడు రాశాను. క్రిస్టోఫర్ కాడ్వెల్ అన్నట్టు అదంతా నా 'ఉద్విగ్న మానస సంభాషణే'. అట్లా 'జలపాత శబ్దంలోకి' (కవితా సంకలనం, 1997) నడిచాను. ఒక దశాబ్ద కాలపు(1997–207) వైయక్తిక అనుభూతుల్ని, సామాజిక

అనుభవాల్ని స్పష్టమైన రాజకీయ దృక్పథంతో వ్యాఖ్యానిస్తే అది 'ఎన్నాద్రి' (కవితా సంకలనం) అయ్యింది.

ఉన్న వ్యవస్థ మీదవున్న అసహనం, మార్పుమీద నమ్మకంతో insider గా వైద్య వ్యవస్థ మేడిపండును ఒలిస్తే 'అందని చందమామ' (దీర్ఘ కవిత) అయ్యింది. ఇంటర్మీడియట్ తర్వాత తెలుగు వచనం రాయడం మర్చిపోయిన నాకు తెలుగు కథకులను, నవలకారులను చూసినప్పుడో, విమర్శకులను చూసినప్పుడో అబ్బురమనిపించేది. ఇంత పగడ్బందీగా అక్షరాల్ని ఎట్లా పేరుస్తారా అని ఆశ్చర్యం వేసేది. Academic గా తెలుగు సాహిత్యాన్ని చదువుకోలేదన్న ఒక complex నాలో వుండేది. అట్లాంటి సమయంలో శ్రీరామకవచం సాగర్ కొంత ఒత్తిడి చేసి రెండు పుస్తకాల మీద సమీక్షలు రాయించి 'ప్రకృతి సాహితి'లో వేసుకున్నడు. బాగా రాశానని compliments పొందుతున్న సందర్భంలో ఒక లబ్ధప్రతిష్ఠుడైన కవి యొక్క కవితాసంపుటిని సమీక్ష చేయమన్నడు. బలహీనమైన కవిత్వముందని చెప్పాల్సి వచ్చి, అదే రాశాను. అది ఇప్పటికీ వెలుగు చూల్లేదు. తెలుగు సాహితీకారులకు విమర్శని అంగీకరించే ప్రజాస్వామిక దృక్పథం లేదని అర్థమయ్యింది. చాలా కాలందాక మళ్ళీ విమర్శ తెరువు పోలేదు.

మా అన్న కాసుల ప్రతాపరెడ్డి 'గుక్క' కవితాసంపుటిలో మా ఇద్దరి ఉమ్మడి అనుభవాలు కొన్ని వ్యక్తమైనవి. చాలా కాలం తర్వాత భిన్నమైన కవిత్వాన్ని చదివినట్టనిపించింది. నా అభిప్రాయాల్ని వ్యక్తం చేయాలనిపించి, రాసి 'చినుకు'కు పంపాను. వైద్యవృత్తి నిత్యం అశాస్త్రీయ ఆలోచనతోటి, మూఢ నమ్మకాలతోటి ప్రజలు ఎట్లా ఇబ్బందుల పాలౌతున్నారో చూసే అవకాశం కల్పించింది. 'తెలుగు నవల–వ్యాపారధోరణి' లో యండమూరి క్షుద్ర సాహిత్యంమీద విరుచుకు పడ్డ ప్రతాపన్న 'ఎల్లమ్మ' కథలో చూపిన ముగింపు, దానిమీద అంపశయ్య నవీన్, దార్ల వెంకటేశ్వర్ రావు చేసిన వ్యాఖ్యానాలు చూసినంక ఖచ్చితంగా నా అభిప్రాయాల్ని చెప్పాలనిపించింది. బహుశ, కాసుల ప్రతాపరెడ్డితో నాకు సంబంధం లేకుంటే రాసేవాడిని కాదు కావచ్చు. తర్వాత మళ్ళీ 2011 దాకా నేను వచనం తెరువు పోలేదు.

వచనం రాయడానికి కావాల్సిన ఎడతెరిపి నా వృత్తి నాకు కల్పించలేదు. అదే సమయంలో కవిత్వం మీద తప్ప నాకు వచనం మీద ఆసక్తి కలుగలేదు. సుంకిరెడ్డితో వున్న సాన్నిహిత్యం వల్ల, అతని కోరిక కాదనలేక 'తెలంగాణ చరిత్ర' ను సమీక్షించాను. అది చూసిన వెంకట్ రెడ్డి కోరిక మేరకు ఒకట్రెండు రాజకీయ వ్యాసాలు రాసిన. శ్రీశ్రీ తర్వాత నాకు అత్యంత ఇష్టమైన కవి శివసాగర్ చనిపోతే రాసిన. నిజానికి అంతకు

మందే 'జనగామ రచయితల సంఘం' సభ్యుల అవగాహన కోసం శివసాగర్ మీద రాయాలనే ఆలోచనతో వుంటి. సాహిత్య సమావేశాల్లోను, సాహిత్య పత్రికల్లోను అకవిత్వం పాలు ఎక్కువైనప్పుడు, కవుల్లో భావదారిద్ర్యం చూసినప్పుడు 'ఆధునిక వచనకవిత్వంలో వస్తు,శిల్పాలు' రాయాలనిపించింది.

తెలంగాణ ఉద్యమ సందర్భంలో వచ్చిన మంచి సంకలనాలను(తెలంగాణ కవిత, మునుం,జులూస్) పరిచయం చేయాలనిపించి కొంత, సంపాదకుల కోరిక మేరకు కొంత సమీక్షలు రాయడానికి కారణమైనవి.కథలు రాయాలనిపించినా కవిత్వానికే పరిమితమౌదామనే, గత పదేండ్లుగా నా అనుభవాల్ని కథలకు ప్లాట్‌గా వాడుకొమ్మని ప్రతాపన్నకు చెపుతుండే వాన్ని. నేను చెప్పినదేదీ తను రాయలేదు. ఇప్పటికి (2012) వచనం రాయగలననే నమ్మకం కుదిరింది. పెండింగ్ ప్లాట్స్‌ను కథలుగా మలుస్తున్నా.

ఇట్లా అనేక మంది వ్యక్తులు, అనేక సందర్భాలు 'ఇరువాలు' కు కారణభూతాలు.కాబట్టి, ఈ సందర్భంగా,

- నా సాహిత్య గురువు, నా గైడ్, నా మిత్రుడు మా అన్న కాసుల ప్రతాపరెడ్డికి (ముందు మాట రాసినందుకు కూడ),
- ఏ మాత్రం సమయం దొరకని స్థితిలో, సహకరించని ఫ్రాక్చర్ చేయితో నేను అడగ్గానే విశ్లేషణాత్మక ముందుమాట రాసిచ్చిన వరవరరావు గారికి,
- గత రెండున్నర దశాబ్దాలుగా సాహిత్య సంబంధాల్ని నెరుపుతూ తొవ్వ చూపుతున్న నందిని సిధారెడ్డి గారికి,
- నిర్మొహమాటంగా, స్వేచ్ఛగా నా భావాల్ని వ్యక్తీకరించే దగ్గరితనమున్న సుంకిరెడ్డి నారాయణరెడ్డి గారికి,
- నన్ను ప్రోత్సహించి 'ఇరువాలు' ప్రచురణ హక్కులను, బాధ్యతలను మోయడానికి ముందుకొచ్చిన మిత్రుడు కందెన వెంకటరెడ్డికి,
- ఇందులో కొన్ని వ్యాసాలు ప్రచురించి ప్రోత్సహించిన మిత్రులు, ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకులు కె.శ్రీనివాస్ గారికి, వివిధ బాధ్యుడు, మిత్రుడు స్కైబాబాకు,
- నమస్తే తెలంగాణ సంపాదకులు అల్లం నారాయణగారికి, మిత్రుడు' చెలిమె' మల్లారెడ్డికి, నేటినిజం సంపాదకులు బైస దేవదాస్‌కు,
- అడిగిందే తడవుగా అందమైన ముఖచిత్రాన్ని అందించిన మిత్రుడు అన్నవరం శ్రీనివాస్‌కు,

- అందంగా ముద్రించి ఇచ్చిన అంకుష్ ప్రింటర్స్ ఉపేందర్‌కు, మిగితా సిబ్బందికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటూ–
- వడ్డెబోయిన శ్రీనివాస్, వంగాల సంపత్‌రెడ్డి మరియు మిగితా గోదావరి సాహితీ మిత్రులను,
- రత్నాకర్‌రెడ్డి, జోగు అంజయ్య,కోడం కుమార్, భాస్కర్, పెట్లోజ్ సోమేశ్వర్, నక్క సురేష్ మరియు మిగితా 'జరసం' మిత్రులను,
- 'మునుం' సంపాదకుడు పేముగంటి మురళీకృష్ణను, 'తెలంగాణ కవిత' సుంకర రమేష్‌ను, 'జులూస్' జగన్‌రెడ్డిని యాది చేసుకుంటూ –
- నా సాహిత్య వ్యాసాంగానికి సహకరిస్తున్న నా సహచరి అపర్ణకూ, పుత్రుడు ప్రత్యూష్‌రెడ్డికి

  ధన్యవాదాలు తెలుపుకుంటూ–

**- డా॥ కాసుల లింగారెడ్డి**

జనగామ
26 సెప్టెంబర్ 2012

## 1

# కవిత్వానికి దండంపెడతా

ముందుగా నేను చెప్పదలుచుకున్నదేమంటే నాకు ఈ రోజు చాలా సంతోషంగా వుంది. ఈ నా సంతోషానికి రెండు ముఖ్య కారణాలున్నాయి. ఒకటి ఇవ్వాళ్ళ సామాజిక ఉద్యమాల కేంద్రమైన ఈ నగరం(విజయవాడ) వేదికమీది నుంచి నా కవితకు ప్రధాన పురస్కారం తీసుకుంటున్నందుకు. నా సంతోషానికి సంబంధించిన రెండవ కారణాన్ని ఈ ప్రసంగం చివరలో మీతో పంచుకుంటాను.

నాకు భాషమీద, భాషకున్న పరిమితులమీద అనేక ఆరోపణలున్నాయి. ఎందుకంటే అవెప్పుడూ నేను వ్యక్తీకరించదలుచుకున్న పూర్తి భావనల్ని ప్రపంచానికి అందించడంలో విఫలమవుతున్నాయి. బహుశా ఇప్పుడు కూడా అట్లాంటి ప్రమాదం జరుగుతుందేమోనని భయపడుతున్నాను. నా మిత్రులు ,కుటుంబ సభ్యులు చాలా మంది తరచూ నన్నొక ప్రశ్న వేస్తుంటారు.

అదేమంటే 'నువ్వు కవిత్వమెందుకు రాస్తావ'ని. బహుశా ఇదే ప్రశ్న కొన్నిసార్లు నన్ను నేను వేసుకుంటాను. సమాధానం కూడ చెప్పుకుంటూ వుంటాను. అదేమంటే నేను రాయకుండా

ఉండలేను కాబట్టి రాస్తున్నాను. ఈ ఉండలేని తనమెందుకంటే ఈ సమాజంతో నాకు అనేక పేచీలున్నాయి. ఈ పేచీల్లో నా వాదన వినిపించేందుకు నా తరపున నియమించుకున్న లాయర్ నా కవిత్వం.

"సహజ మానవునికి, సమిష్టి మానవునికి మధ్య వైరుధ్యమే కవిత్వం ఆవశ్యకత, మన ఆర్థిక కార్యాచరణే కవిత్వం" అంటాడు క్రిస్టోఫర్ కాడ్వెల్. వెంటనే మీరు మరో ప్రశ్న వేయవచ్చు. ఈ వాదన వల్ల ఒనగూడే ప్రయోజనం ఏమిటి?" అని. అవును మనం ఈ విషయం కూడా మాట్లాడుకోవాలి. "కవులు అనధికారిక శాసనకర్తలు (unackwoledged legislators)"-P.B.Shelly. "Only the poet can look beyond the detail and see the whole picture" అంటూ సమాజంలో కవుల ప్రాధాన్యతను అనేక రకాలుగా చెప్పారు. సామాజిక భవిష్యత్ చిత్రపటాన్ని ఆవిష్కరించే కళాకారుడు రచయిత. మనిషి అంతరంగంతో సంభాషించి మానవత్వపు పరిమళాన్ని వెదజల్లేవాడు రచయిత. ప్రపంచంలో అనేక గొప్ప మార్పులు సాహిత్యం వల్లనే సాధ్యపడ్డాయి. ఈనాటి 21వ శతాబ్దపు మానవ పురోగతిని ఈ ఆరు పుస్తకాలు లేకుండా ఊహించగలమా? అవేమిటీ అంటే,

1. ఆరిజన్ ఆఫ్ స్పీసిస్– చార్లెస్ డార్విన్
2. ది రివల్యూషనిబస్ ఆర్బియ సోలెస్టియమ్– నికోలస్ కోపర్నికస్
3. ఫిలాసఫియా నేచురిలిస్ ప్రిన్సిపియా మాథమెటికా– సర్ ఐజాక్ న్యూటన్
4. హామ్లెట్–షేక్స్పియర్
5. కమ్యూనిస్టు మానిఫెస్టో– కారల్ మార్క్స్
6. ఇంటర్ ప్రిటేషన్ ఆఫ్ డ్రీమ్స్–సిగ్మండ్ ఫ్రాయిడ్

ఒక భూస్వామ్యసమాజంలో రెవెన్యూ అధికారిగావుండి ,వ్యసనపరుడై అత్యంత విలాసవంతమైన జీవితాన్ని గడుపుతున్న వ్యక్తి పేద ప్రజల పోరాటాలకు నాయకత్వం వహించడం సాధారణ విషయం కాదుకదా! సాహిత్యం చదవడం అనే ఒకే ఒక మంచి వ్యసనం వల్ల అతను జనరల్ ఛూటేగా మారి జనచైనా జనం గుండె చప్పుడయ్యాడు. భగత్సింగ్ వీలునామాలో జైలుజీవితానికి ముందు తాను ఒక పుస్తకం చదివివుంటే కనుక అసెంబ్లీలో బాంబులు వేసే ఉగ్రవాద చర్యకు పాల్పడి ఉండేవాడిని కాదని అంటాడు. ఆ పుస్తకం లెనిన్ రాసిన 'స్టేట్ అండ్ రివల్యూషన్'. బహుశా అదే జరిగివుంటే భారత దేశ చరిత్రగతి ఇంకో రకంగా ఉండేదేమో! ఇట్లా ఎన్ని ఉదాహరణలైనా ఇవ్వవచ్చు. నన్ను నేను మానవీయ విలువలతో నిలబెట్టుకోవడానికి సాహత్యం చదువుతాను.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1501**

* * *